## నేటి యువత కళా రంగంలోకి రావాలి

▸▸ ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్




**కూకట్ పల్లి , మార్చి 05 (వార్త వేదిక సూర్య ):** నేటి యువత క్రీడలతో పాటు కళారంగంలో కూడా రాణించాలని ప్రముఖ సినీ గేయ రచయిత సుభాష్ చంద్రబోస్ అన్నారు. గురువారం నాడు కూకట్ పల్లి లోని ప్రేకాస స్టూడియోలో నిర్వహించిన పాటల పోటీలో గెలుపొందిన గాయకులకు ఆస్కార్ విన్నర్ సినీ గేయ రచయిత చంద్రబోస్ సింగర్ కొప్పోలు ప్రవీణ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ తెలుగు పాటలోని కమ్మధనాన్ని తమ గళంతో చక్కగా ఆలపిస్తున్నారని పేర్కొన్నారు. పాటల పోటీల విజేతలు భవిష్యత్ లో మరెన్నో పాటలతో ముందుకు రావాలని కోరారు. పోటీలలో తమ నైపుణ్యాన్ని మరింత పెంపొదిస్తుందన్నారు. ఈ సందర్భంగా తన కలం తో కాకుండా గళంతో పాటలు పాడిన సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు చంద్రబోస్, ప్రవీణ్ లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రేకాస ఐకాన్ సింగిల్ కాంపిటేషన్ సీజన్ వన్ కి జడ్జిగా ప్రవీణ్ కుమార్ కొప్పుల వ్యవహరించారు. నిర్వాహకులు సబిత మట్ల, ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు సరిచేయకుండా చలానాలు ఎందుకు?

▸▸ పార్టీ రాష్ట్ర పి ఏ సి సభ్యుడు చిలకల శ్రీనివాస్ యాదవ్



**చౌటుప్పల్ ,మార్చి 05 (వార్త వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో ప్రస్తుతం హైవే రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమయ్యాయి పీఏసీ సభ్యులు చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు సరిగా లేకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం, తగినంత ట్రాఫిక్ సిబ్బంది లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ లేదని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించారని ఫోటోలు తీసి చలానాలు విధించడం సరైంది కాదని బిసివై పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యుడు చిలకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.రోడ్ల పనులు పూర్తికాకపోవడం వల్ల స్థానిక వ్యాపారులు, కిరాణా దుకాణాలు, కూరగాయల వ్యాపారులు తమ వ్యాపారాలు సాగించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.చౌటుప్పల్ లో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకుతగినంత ట్రాఫిక్ సిబ్బంది నియామకం రోడ్ల పక్కన పార్కింగ్ నియంత్రణట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయడంవంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులను కోరారు. రోడ్లు పూర్తిగా సరిగా తయారయ్యే వరకు చలానా నిబంధనలను సడలించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బిసివై పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## వినియోగదారులు వస్తువులు కొనేటప్పుడు రషీదు తీసుకోవాలి



**మోత్కూరు, మార్చి 05 (వార్తా వేదిక సూర్య):** వినియోదారులు ఏ దుకాణాలైన వస్తువులు కొనేటప్పుడు అట్టి వస్తువులపై ముద్రించిన సమాచారం పూర్తిగా చదివి రసీదు తీసుకోవాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య కోరారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దిన వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో స్టార్టస్ విలేజ్ ఎంటర్ ప్రైమర్ ప్రోగ్రాంలో పాల్గొన్న మహిళలకు వినియోగదారుల హక్కులపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వస్తువులు కొనేటప్పుడు వారంటీ గ్యారెంటీ కార్డులు బిల్లుతో పాటు పొందాలని సూచించారు. ఒకవేళ వస్తువు నాణ్యత లేకపోయి చెడిపోయి నష్టపోతే వినియోదారులు కన్జ్యూమర్ కోర్టుకు ఫిర్యాదు చేస్తే నష్ట పరిహారం పొందవచ్చునని తెలిపారు. తునికల కొలతలు తేడాలు ఆహార పదార్థాలు నాణ్యత లోపించిన సేవ లోపల జరిగిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అధికారులు నిర్లక్ష్యం చేసిన ఆయా శాఖల అధికారుల ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు పక్కిరు,కేపీరాజు జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శైలజ, కోఆర్డినేటర్ లోడే భాస్కర్, మండల ప్రతినిధి పల్లపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ నూతన గృహ ప్రవేశం

▸▸ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన సుద్దాల కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ నాయకులు

▸▸ సుద్దాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో సరదాగా కాసేపు గడిపిన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్



**గుండాల ,మార్చి 05 (వార్తా వేదిక సూర్య):** రామరంలో నూతన గృహానికి వెళ్లి సుద్దాల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు చెప్పి ఆశీర్వదించారు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ శుభాభినందనలు తెలియజేశారు.అదే విదంగా ఈ సందర్భంగా పాల్గొన్న సుద్దాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడక వెంకన్న,సీనియర్ నాయకులు గూడ యాదయ్య గౌడ్,దంతురి మల్లయ్య గౌడ్,కోమడ్ల పల్లి మధు,గూడ రవి గౌడ్,రవి,తది తరులు పాల్గొన్నారు.నూతన గృహ ప్రవేశానికి విచ్చేసిన కుటుంబ సభ్యులకు బందు మిత్రులకు, ఆత్మీయ బంధువులకు, శ్రేయోభిలాసులకు అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# రాజ్యసభ సభ్యుడిగా వేముల రెడ్డి నామినేషన్

**మహబూబాబాద్ బ్యూరో, మార్చి 05 ( వార్త వేదిక సూర్య) :** నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా గురువారం గురువారం నామినేషన్ దాఖలు చేయడం జిల్లాకు, ముఖ్యంగా వరంగల్ ఉమ్మడి జిల్లాకు రాజకీయ ప్రాధాన్యత కలిగిన ఘట్టంగా భావించవచ్చు. ఈ నిర్ణయం పార్టీ అధిష్టానం ఆయనపై ఉంచిన నమ్మకానికి సంకేతం. నామినేషన్ ప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దామోదర్ రాజా నరసింహ, పొన్నం ప్రభాకర్ వివేక్ వెంకట స్వామి,మొహమ్మద్ అజహరుద్దీన్, కేశవ రావు, పద్మావతి ఉత్తమ్ కుమార్ రెడ్డి,నాయకుల సమక్షంలో నామినేషన్ దాఖలు చేయగా రెండవ నామినేషన్ స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు తదితరులు సమక్షంలో నామినేషన్ వేయటం పార్టీ ఐక్యత -- రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయి నాయకులు ఒక వేదికపై ఉండటం కాంగ్రెస్ అంతర్గత ఐక్యతకు సంకేతం.

**ప్రాంతీయ ప్రాతినిధ్యం --** మహబూబాబాద్ వంటి ప్రాంతానికి ఢిల్లీలో గళం వినిపించే అవకాశం.భవిష్యత్ **రాజకీయ సమీకరణాలు --** రాజ్యసభలో బలమైన వాదనలతో రాష్ట్ర ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత. కాంగ్రెస్ పార్టీ తరఫున వేం నరేందర్ రెడ్డి గారిని రాజ్యసభ అభ్యర్థిగా ఎంపిక చేయడం తెలంగాణ రాజకీయాల్లో ఒక ప్రాముఖ్యమైన నిర్ణయంగా చూడవచ్చు. ఇది కేవలం ఒక వ్యక్తికి పదవి కల్పించడం మాత్రమే కాకుండా, పార్టీ భవిష్యత్ వ్యూహానికి ప్రతిబింబంగా కూడా భావించాలి.





**అధిష్టాన విశ్వాసం నాయకత్వానికి గుర్తింపు**

రాజ్యసభ టికెట్ అనేది సాధారణ రాజకీయ నియామకం కాదు. ఇది పార్టీకి దీర్ఘకాల సేవలు చేసిన, నిబద్ధత చూపిన నాయకులకు ఇచ్చే గౌరవ స్థానంగా భావించబడుతుంది. వేం నరేందర్ రెడ్డి పై పార్టీ అధిష్టానం ఉంచిన విశ్వాసం, రాష్ట్ర నాయకత్వంతో ఆయనకు ఉన్న సమన్వయాన్ని స్పష్టం చేస్తోంది. తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న రేవంత్ రెడ్డి గారి వ్యూహంలో ఈ ఎంపిక ఒక భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రాంతీయ సమతుల్యత, సామాజిక సమీకరణ, భవిష్యత్ ప్రణాళికతో ముందుకు పోతున్నారు.

**ప్రాంతీయ ప్రాతినిధ్యం -- మహబూబాబాద్కు ప్రాధాన్యం.**

మహబూబాబాద్ వంటి జిల్లా కేంద్రానికి రాజ్యసభ ప్రాతినిధ్యం రావడం అరుదైన అవకాశం. ఢిల్లీలో జరిగే జాతీయ చర్చల్లో ఆ ప్రాంత సమస్యలు, అభివృద్ధి అవసరాలు ప్రస్తావనకు రావడానికి ఇది వేదిక అవుతుంది.ఇప్పటికే ఆ జిల్లాకు చెందిన మరో నేత రాజ్యసభలో ఉండటం నేపథ్యంలో, ద్వంద్వ ప్రాతినిధ్యం రాజకీయంగా జిల్లా ప్రాధాన్యతను పెంచే అంశంగా చెప్పవచ్చు.

**పార్టీ ఐక్యతకు సంకేతం**

నామినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి కీలక నేతల సమక్షం పార్టీ అంతర్గత ఐక్యతకు సూచనగా భావించాలి. ఇటీవల తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి చేసిన ప్రయత్నాలకు ఇది కొనసాగింపుగా కనిపిస్తోంది.

## ఏం ఏఎన్ ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా గుండమల్ల వెంకటేశ్వర్లు

**రంగారెడ్డి, మార్చి 05 ( వార్త వేదిక సూర్య) :** ఏం ఏఎన్ ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షనిగా గుండమల్ల వెంక టేశ్వర్లు ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లా కొల్కుల పల్లి గ్రామానికి చెందిన గుండమల్ల వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర గ్రేటర్ హైదరాబాద్ మూఢనమ్మకాల నిర్మూలన సంఘం అధ్యక్షులుగా ఎన్నిక య్యారు.ఇటీవల జరిగిన రాష్ట్ర కమిటీలో గ్రేటర్ హైద రాబాద్ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి నలుగురు పోటీ పడగా అత్యధిక మెజారిటీతో వెంకటేశ్వర్లు గెలుపొ ందారు.గత రెండున్నర సంవత్సరాలుగా మూఢ నమ్మకాల నిర్మూలన కోసం వెంకటేశ్వర్లు విశేషంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో పర్య టించారు. సౌత్ ఇండియాలో తమిళనాడు చెన్నై, మహా రాష్ట్ర ముంబై, కర్ణాటక బెంగళూరు, ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం విజయవాడ మరియు రాయలసీమల్లోను వెంకటేశ్వర్లు విశేషంగా పనిచేసారు. మొదట రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి గా ఉండి జిల్లాలో అనేక గ్రామాలు పర్యటించారు. ప్రకృతి దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు కులాంతర మతాంతర దండల పెళ్లిలను సమన్వయం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎక్కడ మూఢనమ్మకాల సంఘటనలు జరిగినా వేగంగా స్పందిస్తూ ఆయా ప్రాంతాలకు వెళ్ళి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. కూకట్ పల్లిలో మ్యాజిక్ శిక్షణ పూర్తి చేసుకున్న వెంకటేశ్వర్లు సంఘం ఆద్వర్యంలో జరిగిన కర్నూల్, కూకట్ పల్లి, ఉండవల్లి, మోకిల్లా, చేవెళ్ల లలో జరిగిన శిక్షణా తరగతుల్లో క్రియాశీలకు పాత్ర పోషిస్తూ నాయకత్వం వహించారు. సంఘం నిర్మాణంలో, విస్తరణలో కార్యక్రమాల నిర్వహణలో క్రియాశీలకంగా పని చేసి హైద్రాబాద్ అధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. రెండు సంవత్సరాల పాటు తాను ఈ భాద్యతలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు డా. బైరి నరేష్ సుజాత టీచర్ లు తనకు శుభాకాంక్షలు తెలిపారు. హైద్రాబాద్ అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన ప్రధాన లక్ష్యం మూఢనమ్మకాలను నిర్మూలించడం ప్రజలను చైతన్యపరచడం దానికోసం మరింత అంకితభావంతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తాను అన్నారు తనపై నమ్మకంతో ఓటు వేసిన క్రియాశీలక నాయకులకు, అండగా ఉండి ప్రో త్సహిస్తున్న సంఘం వ్యవస్థాపకులకు వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు ప్రజాసంఘాల వారు వెంకటేశ్వర్లు కు శుభాకాంక్షలు తెలిపారు.



## మూసి ప్రక్షాళన గోదావరి కృష్ణా జిల్లాల వినియోగంపై డిపిఆర్ రూపొందించిన నిధులు విడుదల చేయాలి

● మూసివేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు పిట్టల శ్రీశైలం

**యాదాద్రి భువనగిరి, మార్చి 05 ( వార్త వేదిక సూర్య) :** మూసి ప్రక్షాళన గోదారిబి కృష్ణ జిల్లాల వినియోగంపై డిపిఆర్ రూపొందించిన నిధులను విడుదల చేయాలని మూసి వేదిక జిల్లా గౌరవ అ ధ్య క్షులు పిట్టల శ్రీశైలం డిమాండ్ చేశారు. గురువారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో మూసివేదిక ఆధ్వర్యంలో మూసి ప్రక్షాళన గోదావరి కృష్ణ జలాల వినియోగంపై డిపిఆర్ ప్రకటించి నిధులు విడుదల చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా అధ్యక్షులు మాటూరి బాలరాజు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పిట్టల శ్రీశైలం మాట్లాడుతూ భు వనగిరి ప్రాంత పరిధిలోని మూసి ప్రక్షాళన గోదావరి కృష్ణ జలాల వినియోగంపై డిపిఆర్ రూపొందించిన నిధులను విడుదల చేయాలని, హైదరాబాద్ ప్రాంత ప్రజల వినియోగపు వ్యర్థాలు,మానవ విసర్జీవాలు, పారిశ్రామిక రసాయనాలు, చెత్తాచెదరంతో ప్రవ హిస్తున్న మూసికి ప్రధాన బాధిత ప్రాంతంగా భువనగిరి జిల్లా ఉన్నది, ఈ ప్రాంతంలో భువనగిరి ప్రాంత ప్రజల్ని విష జలాలు, కాలుష్యం నుండి కాపాడుటకు ప్రభుత్వం తక్షణమే పూనుకోవాలి, జిల్లా పరిధిలోని కాలుష్యాన్ని మూసిలో వదేసి పరిశ్రమలపై చర్యలు తీసుకుంటూ ఈ ప్రాంతంలో బూనాదిగాని కాలువ , పిలాయపల్లి కాల్వ, ధర్మారెడ్డి కాల్వ, భీమ లింగం కాల్వ ,ఆసిఫ్ నగర్ కాలువల పరిధిలోని ఎస్టీపీలు ఏర్పాటుచేసి మురుగునీటిని అరికట్టాలి, మూసి విషపు జలాల నుండి శాశ్వత విముక్తి కోసం గోదావరి కృష్ణా జలాల వినియోగం పై డిపిఆర్ ప్రకటించి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తు న్నాం, కేవలం హైదరాబాద్ ప్రాంతం వరకే ప్రభుత్వం సుందరీకరణ, శుద్ధికరణ చేయడం వల్ల ఉపయోగం లేదు, భువనగిరి ప్రాంతాన్ని ప్రభుత్వ ప్రణాళికతో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాము ఇంకా ఈ కా ర్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, టిఆర్ఎస్ నాయకులు కొలుపుల అమరేందర్, సామాజికవేత బట్టు రామచంద్రయ్య, చిన్నయ్య, శ్రీనివాస్ చారి, కో కన్వీనర్ ఎండి జహంగీర్, కొండమడుగు నరసింహ, , సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రారెడ్డి, చీమల కొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,నాయకులు మాయ కృష్ణ, ఎదునూరి మల్లేశం, కొండాపురం యాదగిరి, గుండు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ ఆరోగ్యం కోసం కోకోనట్ జ్యూస్

▸▸ బత్తుల సూరిబాబు

**నల్లగొండ బ్యూరో, మార్చి 5 (వార్తా వేదిక సూర్య ) :** సర్వరోగ నివారణ, సంపూర్ణ ఆరోగ్యం కోసం కోకోనట్ జ్యూస్ నిహాహసేవించి ఆరోగ్యంగా జీవించాలని షాపు నిర్వాహకులుహొబత్తుల సూరిబాబు సూచించారు. గురువారం పట్టణంలోని ఆర్ పి రోడ్ తాలూఖ్ దారి మసీదు వద్ద నూతనంగాహొఏర్పాటు చేసిన శ్రీ సత్యదేవ కోకోనట్ ట్రేడర్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సూరి బాబు మాట్లాడుతూ కోకోనట్ జ్యూస్ ను సేవించడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచుతుందని అదేవిధంగా జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది అన్నారు. నీరసంగా ఉన్నవారు ఈ కొబ్బరి జ్యూస్ ను తీసుకోవడం ద్వారా శక్తిని పెంచుతుందని ప్రతి ఒక్కరు ఈ జ్యూస్ ను సేవించి ఆరోగ్యంగా జీవించాలని ఆయన సూచించారు.

ఒక్క ఫోన్ చేస్తే నిమిషాలలో డోర్హెూడెలివరీ కూడా చేయబడును అని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టి.రాజు, వినయ్, సత్తిబాబు, శ్రీను, జి కె మూర్తి, సతీష్, నరసింహ తదితరులు ఉన్నారు.





Printed, Published and Owned by POLOJU SRINIVASA CHARY, and Printed at SURYA DIGITAL PRINTERS, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya.yadadri@gmail.com